క్లుప్తంగా

ఆగారంలో వైద్య శిబిరం



ఖిల్లాఘనపురం: మండలంలోని ఆగారంలో సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు ఆయుష్‌బేగం తెలిపారు. ప్రజలకు షుగర్, బీపీ తదితర అన్ని పరీక్షలు నిర్వహించామన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించినటుల తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయకర్, గ్రామస్తులు శ్రీకాంత్‌రెడ్డి, మాధవ్, చెన్నయ్య పాల్గొన్నారు.

సింగిల్‌విండో ద్వారా రైతులకు పంట రుణాలు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు అందిస్తామని సంఘం చైర్మన్ మురళీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రుణాలకు సంబంధించిన పోచర్లను రైతులకు అందించిన ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 25 మంది రైతులకు రూ.13.06 లక్షల కొత్త రుణాలు, 22 మందికి రైతులకు రూ.16.94 లక్షల పాత రుణాలు రెన్యూవల్ చేసిన వారికి ఇచ్చామన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని, తద్వార కొత్త రైతులకు రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు తగదు

వనపర్తిటౌన్: ఆర్టీసీ కార్మిక ఉద్యమాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ వనపర్తి కార్యదర్శి కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. ఈ మేరకు సోమవారం వనపర్తి ఆర్టీసీ డిపో ఎదుట ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆర్టీసీకి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, ఇప్పటి వరకు హామీల అమలు చేసేందుకు ప్రాథమికంగా చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారన్నారు. ప్రభుత్వం 11 నెలలుగా ఆర్టీసీ అభ్యున్నతికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో కార్మిక ప్రతినిధులు ఖయ్యూం, జేబీ స్వామి పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం

అమరచింత: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ఏపూరి శ్రీనివాసులు, కృష్ణవేణి దంపతులు సోమవారం పాఠశాల అభివృద్ధి కోసం రూ.లక్ష చెక్కును విరాళంగా ఎంఈఓ భాస్కర్‌సింగ్ అందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంఈఓ కోరారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం కృష్ణవేణమ్మ, వీణాచారి, చంద్రశేఖర్, సుప్రుత, అగ్రీప్ప, వరలక్ష్మి, వైడూర్య, అనురాధ, దోమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీలో విద్యార్థుల ప్రతిభ

వనపర్తిటౌన్: ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన అండర్–14 యోగా పోటీల్లో వనపర్తి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి ర్యాంకు ఆనందిని, 5వ ర్యాంకు మనీషాల సాధించి, రాష్ట్ర యోగా పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి వనపర్తికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో దండు సుగుణ ఉన్నారు.

మద్దతు ధర చెల్లించాలి

అమరచింత: జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా.. అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో మాత్రం ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభించడం లేదని సీపీఐ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు అధికారులను ప్రశ్నించారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే వరి కోతలు జిల్లా వ్యాప్తంగా జోరందుకున్నాయని ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారన్నారు. సమావేశంలో రాజన్న, సామ్యూల్, జిలాని, రామచంద్రి తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేత

పాన్‌గల్: బండపల్లికి చెందిన ముగ్గురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ రాంమూర్తినాయుడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కోమారినాగన్నకు రూ.9వేలు, నర్సింహకు రూ.41వేలు, సుజాతకు రూ.18 వేల చెక్కులను అందజేశామన్నారు. మేస్త్రీ నర్సయ్య, ఆంజనేయుడు, పెద్ద వెంకటస్వామి, సీతమ్మ, రాజబాబు ఉన్నారు.

కుటుంబ సర్వేపై నిర్లక్ష్యం వద్దు



పాన్‌గల్‌లో సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ గోవింద్‌రావు



సర్వేలో పాల్గొనే ఉద్యోగులకు సూచనలు ఇస్తున్న అడిషనల్ కలెక్టర్ సంచిత్‌గంగ్వార్

సాక్షి,నెట్‌వర్క్: సమగ్ర కుటుంబ సర్వేపై సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే విజయవంతంగా పూర్తవుతుందని అడిషనల్ కలెక్టర్ సంచిత్‌గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, డీపీఓ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లావ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే ఎన్యుమనేటర్లకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు శ్రీనివాసరావు, శంకర్‌నాయక్, రవింద్ర, శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ యాదయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ గోవింద్, మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప, డిప్యూటీ తహసీల్దార్లు అశోక్‌నాయుడు, లక్ష్మీకాంత్, కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్, ఎంఈఓ నర్సింహ, ఏపీఎం బిచ్చన్న, ఏఎస్‌ఓ మహేశ్వరి, సీపీఓ భూపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దర్గయ్య తహసీల్దార్ లక్ష్మి, రవికుమార్, సత్యనారాయణరెడ్డి, తిలక్‌కుమార్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్‌సింగ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసులు, డీఆర్‌డీఓ, మండల ప్రత్యేక అధికారి రమాదేవి మున్సిపల్ కమిషనర్ నురుల్ నదీం, మండల నోడల్ ఆఫీసర్ నాగేంద్ర, ఎంపీఓ రోజా, డిప్యూటీ తహసీల్దార్ ఏఎస్‌ఓ రాఘవేందర్, ఎంఈఓ జయరాములు, ఏపీఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి వార్షిక పూజలు



శివాజీనగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

అమరచింత: పట్టణంలో గతేడాది నవంబర్‌లో ప్రతిష్ఠించిన బొడ్రాళ్ల ఉత్సవం నేటితో ఏడాది కావడంతో వార్షిక పూజలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని 10 వార్డుల్లో ప్రతిష్ఠించిన బొడ్రాళ్ల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించిన ఆయా కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సమర్పించారు. పట్టణ నడిబొడ్డున నాభిశిల వద్ద భక్తులు పెద్ద ఎతున్న తరలివచ్చి పూజలు నిర్వహించారు. స్థానిక శివ చౌడేశ్వరి ఆలయం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం చేశారు. బీసీ కాలనీతో పాటు శివాజీనగర్, మహంకాళీ వీధిలో అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు మంగమ్మ, నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్, విడుదల



మదనాపురం: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడంతో 11 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం పోలీసులు మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్యతో పాటు విజయేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు మాసన్న యాదవ్, చాంద్‌పాషా, అశోక్‌కుమార్, మనోజ్‌కుమార్‌తో పాటు మరికొందరి అరెస్టు చేసి విడుదల చేశారు.

కొత్తకోట రూరల్: సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి 10నెలలు కావస్తున్నా నేటికీ పెండింగ్ బిల్లుల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని, వాటిని విడుదల చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్‌ల సంఘం తాజా మాజీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కొత్తకోట మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, బుచ్చన్న, గాదం రాణిపరమేష్, హిమబిందు శంకర్, దేవిలక్ష్మణ్‌నాయక్, చంద్రకళ గోపాల్ నాయక్ ఉన్నారు.

వనపర్తి రూరల్: రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం ఐక్యవేదిక పిలుపు మేరకు వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు చలో హైదరాబాద్ కార్యక్రమానకి వెళ్తున్న సందర్భంగా వారిని ఎస్‌ఐలు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నేత్రదానం మహాదానం



ఖిల్లాఘనపురం: నేత్రదానం మహాదానమని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు అన్నారు. మండలంలోని వెంకటాంపల్లికి చెందిన కొండ బాలయ్య సోమవారం ఉదయం పాముకాటుకు గురై మృతి చెందాడు. అతడి నేత్రాలను కుటుంబ సభ్యులు ఎల్వీప్రసాద్ ఐ క్లీనిక్ కు దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న మధు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఓ కుటుంబ నుంచి నేత్రదానం చేయడం సంతోషం చదగినదన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైన చనిపోతే నేత్రదానం చేయాలనుకునే వారు 99088 06185 నెంబర్‌కు ఫోన్ చేస్తే ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రి నుంచి వైద్యులు వచ్చి తీసుకెళ్తారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు అరుణ, సురేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుదర్ రెడ్డి, రామాంజనేయులు, కేశవులు, రామస్వామి, మహేష్ తదితరులు ఉన్నారు.

ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వండి

వీపనగండ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మౌలాలి విజ్ఞప్తి చేశారు. సోమవారం సంగినేనిపల్లిలో ఇంటింటికీ తిరుగుతూ ఈ నెల 10, 11 తేదీల్లో మండల కేంద్రంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు జాన్‌వెస్లీ, సాగర్ పలువురు జిల్లా నాయకులు పాల్గొంటారని, ఈ మహాసభల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ముత్యాలు, రాముడు, నాగరాజు, తిరుపతయ్య, రంగస్వామి, ఆంజనేయులుగౌడ్, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



మదనాపురం విద్యార్థులు

మదనాపురం: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాల కిష్టయ్య క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి పాలమూరు అండర్ 17 బాలబాలికల సెలక్షన్‌లో మదనాపూర్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. 5 నుంచి 7వ తేదీ వరకు సంగారెడ్డిలో ఈ పోటీలు జరుగనున్నాయి. అండర్ 17 విభాగంలో బాలురు శంకర్ 9 తరగతి, బాలిక విభాగంలో వైశాలి 8 తరగతి ఎంపికయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు మహేందర్, సుదర్శన్‌రావు, ఈశ్వర్‌రావు, రంగయ్య తదితరులు ఉన్నారు.

వనపర్తిటౌన్: సంగారెడ్డి జిల్లాలో మంగళవారం నుంచి 7వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి అండర్–17 హాకీ పోటీలకు వనపర్తి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పీడీలు కుమార్, శ్రీనివాస్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి పాలమూరు జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ చేపట్టగా క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించి రాష్ట్ర హాకీ పోటీలకు జిల్లా నుండి ఆడే అవకాశం దక్కించుకున్నారన్నారు. విద్యార్థులు అనిల్, సంతోష్, మనీష్‌కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం తారాబాయి ఉన్నారు.

ముగ్గురికి తీవ్రగాయాలు

ఆత్మకూర్: ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొట్టుకోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన ఆత్మకూర్‌లో చోటుచేసుకుంది. సోమవారం రాత్రి ఏడు గంటల సమయంలో స్థానిక పరమేశ్వర స్వామి చెరువుకట్టపై జరిగిన ఈ ఘటనలో ప్రభుత్వాస్పత్రిలో ఎంఎన్‌ఓగా విధులు నిర్వహిస్తున్న మహిపాల్, ఆత్మకూర్‌కు చెందిన వడ్డె ఎల్లప్ప, వడ్డె శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన ప్రయాణికులు క్షతగాత్రులను 108 అంబులెన్సులో స్థానిక ప్రభుతాస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు.

అంగన్‌వాడీలను ఆదుకోవాలి

వనపర్తి రూరల్: బకాయిపడ్డ అయిదు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా యూనియన్ సీఐటీయూ అనుభందంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, జ్యోతి, కవిత, అనిత, లక్ష్మి, సరోజ, సుమిత్ర, కవిత తదితరులు పాల్గొన్నారు.

'కొత్తపేట స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపండి'

పాన్‌గల్: మండలంలోని కొత్తపేట స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. సోమవారం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సు కోసం వేచి చూస్తుండగా.. అటుగా వస్తున్న కొల్లాపూర్ డిపో బస్సు డ్రైవర్ పలువురు గ్రామస్తులు చేతి అడ్డు పెట్టినా నిర్లక్ష్యంగా బస్సు ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ప్రయాణికులు బస్సు ఆపేందుకు ముందుకు చేతులు పెట్టడంతో ప్రమాదం జరిగేదని ప్రయాణికులు వాపోయారు. బస్సులో జనం లేకపోయినా బస్సు ఆపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయంపై కొల్లాపూర్ డిపో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. స్టేజీ వద్ద సక్రమంగా బస్సులు ఆపకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం

పాన్‌గల్: బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రూరల్ అభివృద్ధి సొసైటీ సోషల్ మొబిలైజర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని వెంగళాయిపల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో బాల్యవివాహాలను అరికట్టడం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడం, బాలల హక్కులను కాపాడటం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని, పీహెచ్‌సీల్లో అసాధారణ ప్రసవాలతో పాటు అన్ని రకాల వైద్యసేవలు, పరీక్షలు ఉచితంగా జరుగుతున్నాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక ఎంజీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వాస్పత్రిలో సుదీర్ఘకాలంగా ఎంఎన్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఖాజపాషా పదవీ విరమణ కార్యక్రమానికి డీఎంహెచ్‌ఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్‌చౌదరి, హరినారాయణ, విక్రమ్, నిస్సార్‌అహ్మద్, కల్పన, అంజలి, సూపర్‌వైజర్లు సురేందర్‌గౌడ్, నారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్: పట్టణంలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్‌కు అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ చెత్తాచెదారంతో నిండిపోయిందని, వీధి దీపాలు వెలగడం లేదని, డ్రైయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో యూనుస్, శేఖర్, సమీర్, అఖిల్ తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో నిందితుడికి జైలుశిక్ష

ఆత్మకూర్: శాంతిభద్రతలకు భంగం కలిగించేవారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారికి, అలాగే నేరాలకు పాల్పడే వారికి శిక్షలు తప్పవని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్‌తో కలిసి డీఎస్పీ మాట్లాడుతూ.. ఆత్మకూర్ మండలంలోని మేడేపల్లికి చెందిన సాయికుమార్ వరుస చోరీలకు పాల్పడ్డాడని, కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిందితుడిని కోర్టుకు హాజరుపర్చారని తెలిపారు. సోమవారం స్థానిక కోర్టులో పీపీ అరుణోదయకుమార్ వాదనలు విన్న న్యాయమూర్తి వై జానకి నిందితుడికి ఆరు నెలలు జైలుశిక్షతో పాటు రూ.500 జరిమాన విధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ, ఎస్, కోర్టు కానిస్టేబుల్ రాజేందర్‌ను డీఎస్పీ అభినందించారు.

అరెస్టులు కాదు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలి



పాన్‌గల్ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు అయిన మాజీ సర్పంచ్‌లు

పాన్‌గల్: మాజీ సర్పంచ్‌లను అక్రమంగా అరెస్టు చేయడం కాదు... జీపీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండల మాజీ సర్పంచ్‌ల సంఘం డిమాండ్ చేసింది. జీపీల అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో చలో సెక్రెటరియేట్ కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. గతంలో అప్పులు చేసి జీపీల్లో అభివృద్ధి పనులు చేశామని, పదవీ కాలం పూర్తైనా బిల్లులు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు జయరాములుసాగర్, వెంకటయ్యయాదవ్, నాగేష్‌నాయుడు, రాములు, దశరథం, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెరిగేలా బోధన



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు

పాన్‌గల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తూ వారి సామర్థ్యాలను పెంచాలని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని ప్రాథమికోన్నత, కిష్టాపూర్‌తండా, రేమద్దుల ప్రాథమిక పాఠశాలలను ఆయన మానిటరింగ్ టీమ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, అకాడమిక్ పరమైన అన్ని రిజిస్టర్లను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. రేమద్దుల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఎంఈఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్పీలు రాందాసు, బస్తీరామ్, నరసింహారావు, సీఆర్పీ గోవింద్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

బుక్‌కీపర్ల సమస్యలు పరిష్కరించాలి



మదనాపురంలో వినతిపత్రం ఇస్తున్న బుక్‌కీపర్లు

మదనాపురం: బుక్‌కీపర్ల సమస్యలు పరిష్కారించాలని సోమవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుక్‌కీపర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు రాజు మట్లాడుతూ బకాయి ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్ నిధులను వెంటనే గ్రామ సంఘాలకు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం నుంచి రూ.మూడు వేల వేతనం ఇవ్వడంతో పాటు ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళా సమైఖ్య ఏపీఎం కృష్ణవేణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యక్షుడు నిక్సన్, అలివేలు, పద్మ, అరుణ, శ్రీమణి, మునికుమార్ నారాయణ, మన్నెం, సంధ్య పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

పాన్‌గల్: మహిళా సమాఖ్య పరిధిలో గ్రామ స్థాయిలో పనిచేస్తున్న గ్రామ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీఓఏ)ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందన్బంగా ఆసంఘం మండల అధ్యక్షుడు బాలరాజుయాదవ్ మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమాఖ్య ఏపీఎం సక్రూనాయక్‌కు అందజేశారు.

పాన్‌గల్ వనపర్తి జిల్లాలో లేదా..?

- మాజీ మంత్రి విమర్శలు హాస్యాస్పదం
- గ్రంథాలయ అభివృద్ధికి రూ.కోటి మంజూరు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్‌సాగర్

వనపర్తిటౌన్: పక్క నియోజకవర్గానికి చెందిన నాయకుడికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం ఏంటని, వనపర్తిలో నాయకులు లేరా..? అని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమని గ్రంథాలయ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పానగల్ మండలం వనపర్తి జిల్లాలో లేదా? అని ప్రశ్నించారు. వనపర్తి జిల్లా ఏర్పాటుకు కొల్లాపూర్ మండలాలను వనపర్తిలో కలిపేందుకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మమ్మల్ని బ్రతిమాలిన విషయాన్ని మరిచిపోతే ఎలా అన్నారు. జిల్లాకు సంబంధం లేని వ్యక్తికి పదవి దక్కినట్లుగా మాట్లాడటం సరికాదని హితవుపలికారు. కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టే ప్రయత్నం చేసే స్థితికి మాజీ మంత్రి దిగజారారని ఎద్దేవా చేశారు. వనపర్తి గ్రంథాలయానికి వన్నె తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి రూ.కోటి వెచ్చించిస్తున్నామని, టెండర్ ప్రక్రియ పూర్తియ్యిందని త్వరలో పై అంతస్తు నిర్మాణ పనులు చేపడతామన్నారు. కొత్త మండలాలైన రేవల్లి, ఏదుల, చిన్నంబావి, తన సొంత గ్రామమైన మాందాపురంలో నూతన గ్రంథాలయ సొంత భవన నిర్మాణాలకు తొలి విడతలో ఒక్కొక్కదానికి రూ.10 లక్షల చొప్పున కేటాయించామన్నారు. ఒక్కో గ్రంథాలయంలో అన్ని వసతులు సమకూర్చేందుకు రూ.50లక్షలు అవసరం అవుతాయని, విడతల వారీగా నిధులు కేటాయించి నూతన భవనాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్, ఓబీసీ పట్టణాధ్యక్షుడు బొంబాయి మన్యంకొండ, నాయకులు ఎల్.సతీష్, ఎల్‌ఐసీ కృష్ణ, శరవంద తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులు పెట్టొద్దు



దంతనూరులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్

మదనాపురం: ప్రభుత్వం రైతులపై ఎంతో చిత్తశుద్ధితో ముందుకుపోతుందని, అధికారులు వరి కొనుగోలులో తేమ పేరుతో ఇబ్బందులు పెట్టొద్దని మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ సూచించారు. సోమవారం విండో ఆధ్వర్యంలో దంతనూరు, శంకరమ్మపేట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ఆయన ప్రారంభించారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని, దళారులకు విక్రయించి నష్టపోవద్దని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌నారాయణ, పావని, రాములు, వడ్డె కష్ణ, జగదీశ్, హనుమాన్‌రావు, మహదేవన్‌గౌడ్, వెంకటన్న, గుడ్డిల రాములు, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

పాన్‌గల్: మద్దతు ధర కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం సక్రూనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆయన సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 21 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా.. లావు వడ్లు, సన్న వడ్లకు కొనుగోలు కేంద్రాలను వేరు, వేరుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలోని కేంద్రాలను నాలుగు, ఐదు రోజుల్లో మంత్రి జూపల్లి ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీసీలు బాలశివుడు, నాగరాజు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం తగదు

ఆత్మకూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం తాత్సారం చేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూర్, అమరచింత మండలాల్లో ఇది వరకే వరి కోతలు పూర్తై రోడ్లపై ధాన్యం ఆరబోసుకుంటున్నారని, వర్షాలు పడితే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రెవెన్యూ డివిజన్ ఏమయ్యింది?

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ చేస్తామనే హామీ ఏమయ్యిందని బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. డివిజన్ హామీ విస్మరించడంతోనే ప్రజలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. వంద పడకల ఆస్పత్రి, పరమేశ్వరస్వామి చెరువుకట్ట అభివృద్ధి, మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలని, రెండేళ్లుగా డివైడర్లలో వృథాగా ఉన్న బటర్‌ఫ్లైలైట్లను ప్రారంభించాలని కోరారు. అశ్విన్‌కుమార్, అనిల్‌గౌడ్, తమ్మలివిజయ్, ఆనంద్, అంజి, సూరి, రాము ఉన్నారు.